RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

వరంగల్
సంపుటి : 4, సంచిక : 30

శనివారం
జనవరి 03, 2026

పేజీలు : 6
వెల : రూ.3-00

దినపత్రిక



హిడ్మాను మోసం చేసి చంపారు

4లో..



# మూసీ ప్రక్షాళనకు గ్రీన్ సిగ్నల్!

- మార్చి 31లోగా తొలి దశ పనులు.. 21 కి.మీ అభివృద్ధి
- గండిపేట-హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు
- మొత్తం 51 కిలోమీటర్ల పొడవున మూసీ డెవలప్మెంట్
- అదే మార్గంలో ఎలివేటెడ్ కారిడార్లు
- బాపుఘాట్, గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ రూపకల్పన
- శాసన సభలో స్పష్టం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

3లో.

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

మూసీ నది ప్రక్షాళన అంశం తెలంగాణ శాసనసభలో తీవ్ర చర్చకు దారి తీసింది. అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీవేడీ వాదనలు సాగిన ఈ అంశంపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. మూసీ పునరుద్ధరణ అనివార్యమని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి నది, ఉత్తర్‌ప్రదేశ్‌లో గంగా నది, ఢిల్లీలో యమునా నది ప్రక్షాళన ప్రాజెక్టులను ఉదాహరిస్తూ.. అభివ ృద్ధి కోసం కఠిన నిర?యాలు తప్పవని సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, మార్చి 31లోగా మూసీ ప్రక్షాళన తొలి దశ పనులు ప్రారంభిస్తామని, మొదటి దశలో 21 కిలోమీటర్ల మేర అభివ ృద్ధి చేపడతామని సీఎం రేవంత్ రెడ్డి సభలో ప్రకటించారు. ఇదే సమయంలో, మొత్తం ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌పై సంక్రాంతిలోగా స్పష్టత ఇస్తామని వెల్లడించారు. మూసీ ప్రక్షాళనపై విమర్శలకు సమాధానంగా మాట్లాడిన సీఎం.. గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం

# వాట్సాప్ కు ఇంటర్ హాల్‌టికెట్లు

- బోర్డు కీలక నిర్ణయం
- తప్పుల సవరణకు అవకాశం
- ఫిబ్రవరి 25నుంచి పరీక్షలు





**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు విద్యార్థులు, తల్లిదండ్రులకు ఊరటకలిగించేకీలక నిర్ణయం తీసుకుంది.

మిగతా 3వ పేజీలో..

# బీఆర్ఎస్ అసెంబ్లీ బహిష్కరణ

- స్పీకర్, ప్రభుత్వ వైఖరికి నిరసనగా నిర్ణయం
- మీడియాకు వెల్లడించిన మాజీ మంత్రి హరీష్ రావు
- ప్రతిపక్షానికి మైక్ ఇవ్వకుండా గొంతు నొక్కుతున్నారని ఫైర్

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**



తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాలను బహిష్కరించాలని భారత రాష్ట్ర సమితి సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు మీడియాకు వెల్లడించారు. గన్‌పార్క్ వద్ద మాటాడుతూ.. స్పీకర్ మరియు ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు. శాసనసభ నిబంధనలకు విరుద్ధంగా సభను నడుపుతున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బీఏసీ సమావేశానికి ప్రభుత్వం గంటన్నర ఆలస్యంగా రావడాన్ని తప్పుబట్టారు. అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులకు

మిగతా 3వ పేజీలో..

# రూ.1000 కోట్లు తాగేశారు..!

**మూడు రోజుల్లో మద్యం అమ్మకాల లెక్క ఇది**

- తెలంగాణ చరిత్రలోనే ఈ సారి రికార్డ్ బ్రేక్
- డిసెంబర్ 29, 30, 31న అంచనాలకు మించి సేల్
- 2024 చివరి మూడు రోజుల్లో రూ.736 కోట్ల అమ్మకాలు
- ఎక్సైజ్ శాఖకు కాసుల పంట



**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందరరేగా తెలంగాణలో మద్యం అమ్మకాలు రికార్డ్ స్థాయికి చేరాయి. కేవలం మూడు రోజుల్లోనే దాదాపు రూ.వెయ్యి కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరగడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సుక్క ముక్కలేనిదే ఏ సెలబ్రేషన్ లేదు అన్న నానుడిని నిజం చేస్తూ.. వైన్స్, బార్‌లు, పబ్‌లు, రెస్టారెంట్లు అన్నీ కిటకిటలాడాయి. ఎక్సైజ్ శాఖ అధికారిక లెక్కల ప్రకారం, గతేడాదితో పోలిస్తే ఈసారి న్యూ ఇయర్ అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. 2024 డిసెంబర్ చివరి మూడు రోజుల్లో రూ.736 కోట్లు విలువైన మద్యం అమ్ముడవగా.. 2025 డిసెంబర్ చివరి మూడు రోజుల్లో ఈ సంఖ్య రూ.980 కోట్లను దాటింది. కొత్త మద్యం విధానం అమల్లోకి రావడం, కొత్త లైసెన్సుల జారీతో డిసెంబర్ నెల నుంచే మార్కెట్ వేడెక్కింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3,620 మద్యం షాపులు, దాదాపు 1,100 బార్‌లు, పబ్‌లు, క్లబ్‌లు కలిసి డిసెంబర్ నెల మొత్తం మీద డిపోల నుంచి రూ.4,920 కోట్ల విలువైన మద్యాన్ని కొనుగోలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రత్యేకంగా డిసెంబర్ 25 నుంచి 31 వరకు ఒక్క వారంలోనే రూ.1,350 కోట్లకు పైగా అమ్మకాలు నమోదయ్యాయి.

**చివరి మూడు రోజుల్లోనే..**

డిసెంబర్ 29న రూ.280 కోట్లు, డిసెంబర్ 30న రూ.380 కోట్లు, డిసెంబర్ 31న రూ.315 కోట్లకు పైగా అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ శాఖ తెలిపింది. ఈ మూడు రోజుల్లోనే దాదాపు రూ.వెయ్యి కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరగడం తెలంగాణ అబ్కారీ చరిత్రలోనే అరుదైన విషయమని అధికారులు చెబుతున్నారు. ఈ మూడు రోజుల్లోనే 8.30 లక్షల కేసుల లిక్కర్, 7.78 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. న్యూ ఇయర్ వేడుకలు, వీకెండ్, కొత్త మద్యం పాలసీ.. ఈ మూడు కలసి తెలంగాణలో మద్యం విక్రయాలను ఓ కొత్త స్థాయికి తీసుకెళ్లాయని ఎక్సైజ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# 52.82 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్



- పేద ప్రజల ప్రయోజనమే లక్ష్యం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకం ద్వారా రాష్ట్రంలోని కోట్లాది కుటుంబాలకు భారీ ఊరట లభిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ పథకం కింద ప్రస్తుతం 52.82 లక్షల కుటుంబాలు ప్రతి నెలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతున్నాయని ఆయన శాసనమండలిలో వివరించారు. పేదలు, మధ్యతరగతి కుటుంబాలపై విద్యుత్ బిల్లుల భారం తగ్గించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఈ పథకం అమలులో భాగంగా

మిగతా 3వ పేజీలో..

# మోదీ చేతిలో చంద్రబాబు తోలుబొమ్మ

- ఉపాధి హామీపై కేంద్రం కుట్ర పన్నుతోంది
- ముఖ్యమంత్రి మౌనంగా ఉండడం సిగ్గుచేటు
- కొత్త చట్టాన్ని రద్దు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలి
- వైఎస్ హయాంలోనే తొలి ఉపాధి జాబ్ కార్డ్ మంజూరు
- ఏపీ సీఎంపై వైఎస్ షర్మిల ఫైర్



**వేద న్యూస్, అమరావతి ప్రతినిధి :**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుంటే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మౌనంగా ఉండటం దారుణమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా తీసుకొచ్చిన కొత్త చట్టంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం ప్రజల పట్ల చేసిన మోసమేనని ఆమె మండిపడ్డారు. బీజేపీ తెస్తున్న నల్ల చట్టాలకు రాష్ట్ర ప్రభుత్వం చప్పట్లు కొడుతుండటం అత్యంత సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం కీలకంగా నిలిచిందని షర్మిల గుర్తు చేశారు. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే దేశంలో తొలి ఉపాధి హామీ జాబ్ కార్డు ఆంధ్రప్రదేశ్‌లో జారీ అయిందని చెప్పారు. ఈ పథకం ద్వారా ఏటా దాదాపు ఎనభై లక్షల మంది పేదలకు ఉపాధి హక్కుగా మారిందని వివరించారు. దేశంలోనే ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందున్నా, కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం పేరుతో దీన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టం వల్ల రాష్ట్రంపై ఏటా సుమారు నాలుగు వేల ఐదు వందల కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని షర్మిల తెలిపారు. ఈ విషయం తెలిసి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికే అప్పులతో జీతాలు చెల్లిస్తున్న ప్రభుత్వం, ఉపాధి హామీ పథకానికి కావాల్సిన నిధులను ఎక్కడి నుంచి తెస్తుందని ప్రశ్నించారు. ఈ చట్టం గోరు చుట్టుపై రోకలి పోటులా మారిందని వ్యాఖ్యానించారు. నిరుద్యోగం అధికంగా ఉన్న రాష్ట్రంలో

మిగతా 3వ పేజీలో..

# కేసీఆర్ వదిలిన బాణం కవిత!

- హరీశ్ రావుపై విమర్శలకు ఎందుకు స్పందించలేదు
- ప్రస్తుతం ఆమె ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలి
- తన తండ్రి హయాంలోనే అన్యాయాలపై ప్రశ్నిస్తే బాగుండేది
- కవితపై కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

3లో..

# యూరియా కొరతపై అసెంబ్లీలో రచ్చ రచ్చ

- ప్లకార్డులతో నిరసన తెలిపిన బీఆర్ఎస్
- రైతుల సమస్యలపై చర్చకు డిమాండ్
- ప్రభుత్వం-ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం



**వేద న్యూస్, తెలంగాణ ప్రతినిధి:**

తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాల రెండో రోజు తీవ్ర ఉద్రిక్తతల నడుమ కొనసాగుతోంది. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరత అంశంపై వెంటనే చర్చ జరగాలని డిమాండ్ చేస్తూ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అసెంబ్లీలో పెద్ద ఎత్తున నిరసనకు దిగింది. ఈ ఉదయం సభ ప్రారంభమైన వెంటనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని అసెంబ్లీ హాల్‌లోకి ప్రవేశించారు. 'కాంగ్రెస్ వచ్చింది.. రైతులను నిండా ముంచింది' అంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వ్యవసాయ సీజన్ కీలక దశలో ఉన్నప్పటికీ రైతులకు సకాలంలో యూరియా అందడం లేదని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. పొలాల్లో పంటలు కీలక దశలో ఉండగా ఎరువుల కొరత రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందని, ప్రభుత్వ నిర్లక్ష్యమే ఇందుకు కారణమని వారు మండిపడ్డారు. యూరియా సరఫరాపై తక్షణమే చర్చ చేపట్టాలని కోరుతూ బీఆర్ఎస్ సభ్యులు వాయిదా తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టారు. రైతుల సమస్యలను పక్కనపెట్టి సభను సాధారణ కార్యక్రమాలతో కొనసాగించడం సరికాదని వారు స్పష్టం చేశారు. అయితే ప్రతిపక్షాల నిరసనపై శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్ష సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయం జరగడం ఇష్టం లేనట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. సమస్యలుంటే సభలో నిర్దిష్టమైన పద్ధతుల్లో చర్చకు రావాలని, కానీ ఇలా నినాదాలు చేస్తూ సభా సమయాన్ని వ ృథా చేయడం సరైంది కాదని ఆయన సూచించారు. ప్రభుత్వం రైతుల సమస్యలపై బాధ్యతతోనే వ్యవహరిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు యూరియా అంశంపై పాయింట్ ఆఫ్ ఆర్డర్ కోరారు. అయితే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దానికి అనుమతి నిరాకరించారు. ప్రశ్నోత్తరాల సమయంలో పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు అవకాశం లేదని బీఆర్ఎస్ నేత హరీశ్ రావుకు స్పీకర్ స్పష్టం చేశారు. అయినప్పటికీ ప్రతిపక్ష సభ్యులు వెనక్కి తగ్గకుండా నిరసన కొనసాగించడంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. రైతులకు యూరియా సరఫరాపై ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వలేదని బీఆర్ఎస్ ఆరోపిస్తుండగా, ప్రతిపక్షం కావాలనే సభను అడ్డుకుంటోందని ప్రభుత్వం కౌంటర్ ఇస్తోంది. ఈ పరిణామాలతో అసెంబ్లీలో ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరింత తీవ్రమైంది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం నిరాహార దీక్ష

- ఈ నెల 5న మండల కేంద్రంలో ఆందోళన

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**



ఇల్లంతకుంట మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5వ తేదీన మండల కేంద్రంలో నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు సామాజిక ఉద్యమ కారుడు సావనపెల్లి రాకేష్ తెలిపారు. మండల ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ దీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం నుంచే ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తున్నామని రాకేష్ పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల కచ్చా రోడ్లను తార్ రోడ్లుగా అభివ ృద్ధి చేయాలని, ఇల్లంతకుంట నుంచి కరీంనగర్ వెళ్లేందుకు వంతడుపుల-కందికట్కూర్-పొత్తూరు మీదుగా మల్లాపూర్ వరకు రహదారి మంజూరు చేయాలని, అలాగే ఇంటర్ తర్వాత చదువుకునే విద్యార్థుల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇంతకుముందు అన్ని గ్రామాల యువకులతో ఐక్య వేదిక ఏర్పాటు చేసి వారం రోజుల పాటు చేపట్టిన నిరాహార దీక్షల ఫలితంగా తార్ రోడ్డు నిర్మాణం, 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ఇల్లంతకుంట బస్టాండ్‌లో తాత్కాలిక మరుగుదొడ్లు సాధ్యమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం మండల ప్రజా సమస్యలతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు ప్రధాన డిమాండ్‌గా ఈ నిరాహార దీక్ష చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల మేధావులు, యువకులు, విద్యార్థులు, ప్రజలు రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని దీక్షను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# రజక సంఘం కార్యవర్గ ఎన్నిక

**వేద న్యూస్, బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామ రజక సంఘం అధ్యక్షుడిగా అలువాల చెల్లయ్యను ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా అలువాల రాజయ్యను ఎన్నుకు న్నారు. కోశాధికారిగా అలువాల తిరుపతిని ఎన్నుకున్నారు. సభ్యులు అలువాల రాజయ్య, మెడిచెలిమి లచ్చయ్య, రాజయ్య, అలువాల ధర్మయ్య, భూమయ్య, శంకరయ్య, నర్సయ్య, రాములు, కనకయ్య, సత్తయ్య, ముత్తయ్య, రాజయ్య, సత్తయ్య, అంజయ్య, మల్లేశం, శేఖర్, రజక సంఘం సభ్యులకు, కృతజ్ఞతలు తెలిపారు.

# సైబర్ మోసాలకు విద్యావంతులే బలవుతున్నారు



- అనుమానాస్పద లింకులు క్లిక్ చేయొద్దు
- ఆన్ లైన్ బెట్టింగుల జోలికి వెళ్లొద్దు
- మెదక్ ఎస్పీ డీవీ శ్రీనివాసరావు
- సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**వేద న్యూస్, మెదక్ జిల్లా:**

సైబర్ నేరాలకు గురవుతున్న వారిలో ఎక్కువ మంది విద్యావంతులే ఉండటం బాధాకరమని అన్నారు. అవగాహన లోపం, అత్యాశ, తొందరపాటు నిర?యాలే ఇందుకు ప్రధాన కారణాలని మెదక్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు సైబర్ వారియర్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బందికి సైబర్ నేరాలపై విస్త ృత అవగాహన కల్పించారు. ఈ సందరరేగా ఎస్పీ మాట్లాడుతూ.. కావున విద్యావంతులు, యువత మరింత అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానం కలిగిన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సిబ్బందికి ముఖ్యంగా వాట్సాప్ ద్వారా వచ్చే ఏపీకే ఫైల్ మోసాలు, పెట్టుబడి మోసాలు, అనధికారిక లోన్ యాప్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న వివిధ రకాల మోసాలపై అవగాహన కల్పించారు. అలాగే ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు, బెట్టింగ్‌కు అలవాటు పడటం వల్ల ఎదురయ్యే ఆర్థిక, మానసిక దుష్పరిణామాలపై కూడా వివరించారు. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా యాప్‌లలో గోప్యత, భద్రత సెట్టింగ్‌ల ప్రాముఖ్యతను సిబ్బందికి తెలియజేశారు. అవగాహన కార్యక్రమం అనంతరం సైబర్ వారియర్స్ బ ృందం సిబ్బంది మొబైల్ ఫోన్‌లను పరిశీలించగా, కొంత మంది ఫోన్‌లలో ఏపీకే ఫైల్‌లు గుర్తించబడినట్లు తెలిపారు. వాటిని వెంటనే తొలగించడంతో పాటు, సోషల్ మీడియా అప్లికేషన్‌లలోని గోప్యత, భద్రత సెట్టింగ్‌లను తనిఖీ చేసి సురక్షిత వినియోగంపై మార్గదర్శనం చేసినట్లు తెలిపారు. ఈ సందరరేగా అనధికారిక లోన్ యాప్‌లు తక్కువ సమయంలో రుణం ఇస్తామని ఆకర్షించి అధిక వడ్డీలు వసూలు చేయడం, మొబైల్‌లోని కాంటాక్ట్స్, ఫోటోలు, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం, రుణం చెల్లించలేని పరిస్థితుల్లో బెదిరింపులు, అశ్లీల సందేశాలు పంపడం, పరువు నష్టం కలిగించడం వంటి ఘటనలు జరుగుతున్నాయని వివరించారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, తెలియని యాప్‌లు డౌన్‌లోడ్ చేయరాదని, బ్యాంక్ వివరాలు, ఓటీపీలు ఇతరులకు తెలియజేయకూడదని జిల్లా పోలీసులు సూచించారు. సైబర్ నేరాలకు గురైన వారు వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్ లేదా సంబంధిత వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.

# గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని జవారిపేట గ్రామ శివారులో గుర్తు తెలియని మహిళ మ ృతదేహం లభ్యమైంది. గ్రామ శివారు ప్రాంతంలో మహిళ మ ృతదేహం ఉన్నట్లు గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మ ృతదేహాన్ని పరిశీలించారు. ప్రాథమికంగా మ ృతురాలి వయస్సు సుమారు 60 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు తెలిపారు. అయితే ఆమె వివరాలు ఇంకా తెలియరాలేదని, మ ృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టామని వెల్లడించారు. ఈ మహిళను ఎవరైనా గుర్తుపట్టినట్లయితే లేదా ఆమెకు సంబంధించిన వివరాలు తెలిసిన వారు ఇల్లంతకుంట ఎస్ఐ సెల్ నెంబర్ 8712656372 కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# వరంగల్ పునర్నిర్మాణం వేగవంతం చేయాలి

- జిల్లాను ఆరు ముక్కలుగా విభజించారు
- కాకతీయుల చారిత్రక వైభవాన్ని విధ్వంసం అయింది
- ఆచార్య కూరపాటి వెంకటనారాయణ



**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

విధ్వంసానికి గురైన వరంగల్ మహానగరాన్ని పునర్నిర్మించే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల వేదిక చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన సంవత్సరం సందరరేగా హన్మకొండ బాలసముద్రంలోని తన స్వగ ృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తెలంగాణ జిల్లాల పునర్విభజన ఒక ప్రహసనంగా మారిందని విమర్శించారు. జనాభా ప్రాతిపదిక, భౌగోళిక వైశాల్యం, వనరుల లభ్యత, అభివ ృద్ధి సామర్థ్యం వంటి కీలక అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా, కేవలం చౌకబారు రాజకీయ ప్రకటనలతో ప్రజలను ప్రలోభ పెట్టే విధంగా నిర?యాలు తీసుకున్నారని ఆరోపించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను ఆరు ముక్కలుగా విభజించడం ద్వారా ప్రాంత అభివ ృద్ధిని అడ్డుకోవడమే కాకుండా, కాకతీయుల చారిత్రక వైభవాన్ని విధ్వంసం చేసే ప్రయత్నం జరిగిందని మండిపడ్డారు. వరంగల్‌కు ఉన్న చారిత్రక, సాంస్క ృతిక, విద్యా ప్రాధాన్యతను ద ృష్టిలో పెట్టుకుని ప్రస్తుత పాలకులు నగర పునర్నిర్మాణంపై ప్రత్యేక ద ృష్టి సారించాలని ఆయన కోరారు. మౌలిక వసతుల అభివ ృద్ధి, రవాణా, విద్య, వైద్య రంగాల్లో సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ సంగని మల్లేశ్వర్, సాయిని నరేందర్, డాక్టర్ చందా మల్లయ్య, డాక్టర్ నల్లాని శ్రీనివాస్, మెరుగు బాబు యాదవ్, డాక్టర్ వంగాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో పోలీసుల తనిఖీ

**వేద న్యూస్, కాసిపేట:**



కాసిపేటలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ను శుక్రవారం కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు సందర్శించి బ్యాంక్ ప్రాంగణంలో భద్రతా తనిఖీలు నిర్వహించారు. ఈ సందరరేగా బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పని తీరు, భద్రతా ఏర్పాట్లపై సమీక్ష చేపట్టి బ్యాంక్ మేనేజర్‌కు పలు సూచనలు చేశారు. బ్యాంక్ లోపల, బయట ఉన్న సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయాలని, క్యాష్ కౌంటర్లు, లాకర్ రూమ్, ఏటీఎం ప్రాంతాల్లో పూర్తి పర్యవేక్షణ ఉండేలా చూడాలని సూచించారు. అలాగే అలారం వ్యవస్థలు సరిగా పనిచేయాలని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సూచనలను తప్పనిసరిగా అమలు చేస్తామని బ్యాంక్ మేనేజర్ హామీ ఇచ్చారు.

# డ్రైవింగ్‌లో సీట్‌బెల్ట్ తప్పనిసరి



- జిల్లా రవాణాశాఖ అధికారి లక్ష్మణ్
- రోడ్డు మాసోత్సవాల్లో భాగంగా వాహనాల తనిఖీ

**వేద న్యూస్, వేములవాడ:**

డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ స్పష్టం చేశారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందరరేగా జిల్లా రవాణా శాఖ సిబ్బంది శుక్రవారం వేములవాడ కమాన్ వద్ద కార్లను తనిఖీ చేశారు. ఈ సందరరేగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కార్ల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, రాంగ్ రూట్‌లో వెళ్లకూడదని, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేయరాదని హెచ్చరించారు. వాహనాలను నియంత్రిత వేగంతో నడపాలని, రివర్స్‌లో వెళ్లేటప్పుడు వాహనం కింద, వెనుక భాగాన్ని తప్పనిసరిగా గమనించాలని తెలిపారు. సీట్‌బెల్ట్ ధరించి వాహనం నడిపిన వాహనదారులకు స్వీట్లు పంపిణీ చేశారు. సీట్‌బెల్ట్ లేకుండా వాహనం నడిపిన వారికి దాని ప్రాముఖ్యతను వివరించారు. వాహనాలకు రోడ్డు భద్రతా స్టిక్కర్లు అతికించి, సీట్‌బెల్ట్‌తోనే డ్రైవింగ్ చేస్తామని వాహనదారులతో రోడ్డు భద్రత మాసోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ రాజు, మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్, మోటారు వాహనాల సహాయక తనిఖీ అధికారి రజిని, ప ృథ్వీరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# దిశా మోడల్ స్కూల్‌ను సందర్శించిన సర్పంచ్

**వేద న్యూస్, కాసిపేట:**




కాసిపేట మండలంలోని తాటిగూడ గ్రామంలో ఉన్న ప్రభుత్వ దిశా మోడల్ పాఠశాలను గ్రామ సర్పంచ్ మడావి వెంకటేష్ సందర్శించారు. ఈ సందరరేగా పాఠశాలలోని తరగతి గదులు, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించిన సర్పంచ్, ఆహారం నాణ్యతతో ఉండేలా చూడాలని, వంటగదిని పరిశుభ్రంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణపై ఆరా తీసి, అవసరమైన మరమ్మతులను పంచాయతీ నిధులతో చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చదువుపై ద ృష్టి సారించాలని సూచించారు. ఉపాధ్యాయుల కొరత తదితర సమస్యలపై పాఠశాల అభివ ృద్ధి కమిటీ, ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, అంగన్‌వాడీ టీచర్ రూప, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



- ☐ మార్చి 31లోగా తొలి దశ పనులు.. 21 కి.మీ అభివృద్ధి
- ☐ గండిపేట-హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు
- ☐ మొత్తం 51 కిలోమీటర్ల పొడవున మూసీ డెవలప్మెంట్
- ☐ అదే మార్గంలో ఎలివేటెడ్ కారిడార్లు
- ☐ బాపుఘాట్, గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ రూపకల్పన
- ☐ శాసన సభలో స్పష్టం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

# మూసీ ప్రక్షాళనకు గ్రీన్ సిగ్నల్!

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

మూసీ నది ప్రక్షాళన అంశం తెలంగాణ శాసనసభలో తీవ్ర చర్చకు దారి తీసింది. అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీవేడీ వాదనలు సాగిన ఈ అంశంపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. మూసీ పునరుద్ధరణ అనివార్యమని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి నది, ఉత్తర్‌ప్రదేశ్‌లో గంగా నది, ఢిల్లీలో యమునా నది ప్రక్షాళన ప్రాజెక్టులను ఉదాహరిస్తూ.. అభివ ృద్ధి కోసం కఠిన నిర?యాలు తప్పవని సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, మార్చి 31లోగా మూసీ ప్రక్షాళన తొలి దశ పనులు ప్రారంభిస్తామని, మొదటి దశలో 21 కిలోమీటర్ల మేర అభివ ృద్ధి చేపడతామని సీఎం రేవంత్ రెడ్డి సభలో ప్రకటించారు. ఇదే సమయంలో, మొత్తం ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌పై సంక్రాంతిలోగా స్పష్టత ఇస్తామని వెల్లడించారు. మూసీ ప్రక్షాళనపై విమర్శలకు సమాధానంగా మాట్లాడిన సీఎం.. గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం దాదాపు 60 వేల కుటుంబాలను తరలించారని, ఉత్తర్‌ప్రదేశ్‌లో గంగానది ప్రక్షాళనకూ వేలాది మందిని పునరావాసం కల్పించి తరలించారని గుర్తు చేశారు. ఢిల్లీలో యమునా ప్రక్షాళన హామీతోనే ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని వ్యాఖ్యానిస్తూ.. అభివ ృద్ధి అంటే నిర?యాలు తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు.

**21 కి.మీతో తొలి దశ..**

మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టును దశల వారీగా చేపట్టనున్నట్లు ప్రకటించిన సీఎం.. తొలి దశలో గండిపేట-హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 21 కిలోమీటర్లు అభివ ృద్ధి చేస్తామని తెలిపారు. 2026 మార్చి 31 కల్లా తొలి దశ పనులు ప్రారంభించే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. ఈ దశకు అవసరమైన నిధుల్లో భాగంగా నాబార్డ్ నుంచి రూ.4,100 కోట్లు సమకూరనున్నట్లు సమాచారం.

**51 కి.మీ ఎలివేటెడ్ కారిడార్లు**

గండిపేట నుంచి గౌరెల్లి వరకు మొత్తం 51 కిలోమీటర్ల పొడవున మూసీ నది అభివ ృద్ధి చేపడతామని సీఎం వెల్లడించారు. అదే మార్గంలో 51 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామని చెప్పారు. నగర ట్రాఫిక్ సమస్యలకు ఇది కీలక పరిష్కారంగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. తెలంగాణలో మూసీ నది సుమారు 240 కిలోమీటర్లు ప్రవహిస్తుందని పేర్కొన్న సీఎం.. అనంతగిరి హిల్స్ నుంచి వాడపల్లి వరకు మూసీ ప్రవాహం కొనసాగుతుందన్నారు. మూసీ-ఈసీ నదులు కలిసే ప్రాంతంలో బాపుఘాట్ నిర్మాణం, అక్కడే గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ చేపట్టనున్నట్లు ప్రకటించారు. అలాగే మీర్‌ఆలం ట్యాంక్‌పై రూ.450 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం కూడా మూసీ అభివ ృద్ధిలో భాగమేనని తెలిపారు.

**కబ్జాలపై ఉక్కుపాదం**

నదులు, జలాశయాలను కలుషితం చేసి.. కబ్జాలు చేసి ఫాంహౌస్‌లు నిర్మించారని ప్రతిపక్షాలపై సీఎం తీవ్ర విమర్శలు గుప్పించారు. జంట జలాశయాలకు కలిపిన అక్రమ డ్రైనేజీలను కూలగొట్టామని, కబ్జాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

# మోదీ చేతిలో చంద్రబాబు తోలుబొమ్మ

ఉపాధి అవకాశాలను కుదించే ప్రయత్నం జరుగుతుంటే, ప్రజలకు ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని షర్మిల నిలదీశారు. మీరు రాష్ట్ర ముఖ్యమంత్రామా లేక కేంద్ర పాలకుల చేతిలో తోలుబొమ్మనా అని చంద్రబాబును ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉపాధి హామీ పథకానికి ఊపిరి తీసే ఈ కొత్త చట్టాన్ని వెంటనే రద్దు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కూటమి పార్టీలను డిమాండ్ చేశారు. పాత ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించేలా కేంద్రాన్ని బేషరతుగా కోరాలని షర్మిల స్పష్టం చేశారు. లేనిపక్షంలో, కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఎండగడుతుందని హెచ్చరించారు. పేదల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ చివరి వరకూ పోరాడుతుందని ఆమె తేల్చి చెప్పారు.

# కేసీఆర్ వదిలిన బాణం కవిత!



**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

కవిత ప్రస్తుతం కేసీఆర్‌కు సన్నిహితంగా ఉన్న బీఆర్ఎస్ నాయకులందరినీ దూరం చేసే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. అసెంబ్లీ లాబీల్లో మీడియాతో మాట్లాడిన ఆయన, కవిత నిజంగా బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారా లేదా అనే విషయాన్ని స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ రోజూ అసెంబ్లీకి వస్తేనే బీఆర్ఎస్ పుంజుకుంటుందని కవిత చేసిన వ్యాఖ్యలు ఆమె రాజకీయ భవిష్యత్తుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై కవిత చేసిన వ్యాఖ్యలను మంత్రి తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు కవిత వెంటనే స్పందించారని, కానీ హరీశ్ రావుపై వచ్చిన విమర్శలపై ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ పరిణామాలను చూస్తే కవిత కేసీఆర్ వదిలిన రాజకీయ బాణంలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నల్గొండ జిల్లాకు కేసీఆర్ పాలనలో జరిగిన అన్యాయాలపై కవిత అప్పట్లో ప్రశ్నించి ఉంటే బాగుండేదని ఆయన వ్యాఖ్యానించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసిందని కవిత స్వయంగా అంగీకరించడం హర్షణీయమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు దోచుకున్నారని కవిత స్వయంగా చెప్పడం ద్వారా ఆ పార్టీ అంతర్గత విభేదాలు బహిర్గతమవుతున్నాయని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# అంగన్వాడి సెంటర్లో సామూహిక సీమంతాలు



**వేద న్యూస్, రుద్రూర్:**

రుద్రూర్ మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్-3లో గర్భిణులు, బాలింతలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రసన్న కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత, ఉప సర్పంచ్ షేక్ నిస్సార్, వార్డు మెంబర్లు హాజరయ్యారు. అనంతరం సర్పంచ్ ఇందూర్ సునీత, ఉప సర్పంచ్ షేక్ నిస్సార్, వార్డ్ మెంబర్లు ఇమ్రాన్లకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలత, హెల్త్ సూపర్వైజర్ సుమతి, గౌరీ, శిరీష, ఆశా వర్కర్ ప్రమీల, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంబంలో ఫ్రైడే.. డ్రైడే



**వేద న్యూస్, రుద్రూర్:**

రుద్రూర్ మండలం అంబం (ఆర్) గ్రామంలో శుక్రవారం వైద్య ఆరోగ్య సిబ్బంది ఫ్రై డే.. డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ నీటి కుళాయిలను పరిశీలించారు. డెంగీ, మలేరియా వంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేపల్లె సాయి ప్రసాద్, సెక్రటరీ శ్రావణ్, కారోబార్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సర్పంచ్ కు పరామర్శ



**వేద న్యూస్, శాయంపేట :**

శాయంపేట మండలం సూరంపేట గ్రామ సర్పంచ్ సూరం శశిపాల్ రెడ్డి అమ్మమ్మ వెన్నపురెడ్డి కోమలమ్మ ఇటీవల మృతి చెందగా, శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి పార్ధీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసి శ్రావణ్ కుమార్, నర్ర రాజు, చెన్నబోయిన అజయ్ కుమార్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కేయూలో ఉమెన్స్ టీచర్స్ డే సంబరాలు

**వేద న్యూస్, కేయూ క్యాంపస్ :**

కాకతీయ విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ విమెన్ స్టడీస్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో ఉమెన్స్ టీచర్స్ డే సంబరాలు నేడు ఉదయం 10.30 గంటలకు విశ్వవిద్యాలయ సెనేట్ హాల్లో నిర్వహించనున్నట్లు కేంద్ర సంచాలకులు డాక్టర్ బి. దీపా జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, విశిష్ట అతిథిగా జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ సత్య శారద పాల్గొననున్నారు. గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం, క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, పాలక మండలి సభ్యులు డాక్టర్ బి. సుకుమారి, డాక్టర్ బి. రమ, కే. అనితా రెడ్డి, బీసీ సెల్ సంచాలకులు డాక్టర్ బి. సతీష్ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

# వాట్సాప్ కు ఇంటర్ హాల్‌టికెట్లు

ఇంటర్ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను నేరుగా తల్లిదండ్రుల వాట్సాప్‌కు పంపించాలని బోర్డు నిర్ణయించింది. ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని, పరీక్షలకు దాదాపు రెండు నెలల ముందే ఈ హాల్‌టికెట్లు పంపించనున్నారు. హాల్‌టికెట్లు ముందుగానే తల్లిదండ్రులకు అందితే, వాటిలో ఉన్న పేరు, పుట్టిన తేదీ, పరీక్ష కేంద్రం, పరీక్షల తేదీలు వంటి వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే ముందే గుర్తించి సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని బోర్డు అధికారులు తెలిపారు. చాలా మంది తల్లిదండ్రుల వద్ద స్మార్ట్ ఫోన్లు ఉండటంతో ఈ విధానం మరింత ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల హాల్‌టికెట్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, ఏవైనా పొరపాట్లు కనిపిస్తే వెంటనే సంబంధిత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు తెలియజేయాలని ఇంటర్ బోర్డు సూచించింది. హాల్‌టికెట్ నంబర్, పరీక్ష కేంద్రం చిరునామా, ఏ రోజు ఏ పరీక్ష జరుగుతుందో వంటి సమాచారం తల్లిదండ్రులకు స్పష్టంగా తెలియజేయడమే ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు. ఈ కొత్త విధానం ద్వారా పరీక్షల నిర్వహణ మరింత పారదర్శకంగా, సమర్థంగా సాగుతుందని బోర్డు ఆశాభావం వ్యక్తం చేసింది.

# బీఆర్ఎస్ అసెంబ్లీ బహిష్కరణ

మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రధాన ప్రతిపక్షానికి మైక్ ఇవ్వకుండా గొంతు నొక్కుతున్నారని విమర్శించారు. పార్లమెంటులో ప్రధాన నాయకులపై విమర్శలు జరిగితే అవి సహించబడుతున్నాయని, అదే విధంగా అసెంబ్లీలో మాట్లాడితే తప్పేంటని ప్రశ్నించారు. అసెంబ్లీని గాంధీ భవన్‌లాగా, సీఎల్పీ సమావేశంలాగా మార్చారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహార శైలిపై హరీష్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో మాటల తీరుతో సభను అవమానిస్తున్నారని, మూసీ దుర్వాసనకంటే ముఖ్యమంత్రి నోటివెంట వచ్చే మాటల దుర్వాసనే ఎక్కువని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి పదవికి తగిన హుందాతనం కనిపించడం లేదని, రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తెలంగాణకు, నీళ్లకు ద్రోహి అంటూ వ్యాఖ్యానించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ నడుస్తోందని, ప్రతి పనిలో కమిషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీలో ప్రతిపక్ష స్వరాన్ని అణిచివేస్తున్నారని పేర్కొంటూ, ఈ అన్యాయాలకు నిరసనగా శీతాకాల సమావేశాలను పూర్తిగా బహిష్కరిస్తున్నామని హరీష్ రావు ప్రకటించారు.

# 52.82 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్

లబ్ధిదారుల తరఫున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు విద్యుత్ పంపిణీ సంస్థలకు రూ.3,593.17 కోట్లను చెల్లించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో 25,35,560 కుటుంబాలు, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో 27,46,938 కుటుంబాలు గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ లబ్ధిని పొందుతున్నాయని వివరించారు. ఈ సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, మరింత మంది అర్హులైన కుటుంబాలకు పథకం చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గృహ జ్యోతి పథకం వల్ల గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లోనూ పేద ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరుతోందన్నారు. ముఖ్యంగా కూలీలు, రైతులు, చిన్న ఉద్యోగులు, వృద్ధులు విద్యుత్ బిల్లుల భారం లేకుండా నిశ్చింతగా జీవించగలుగుతున్నారని చెప్పారు. విద్యుత్ వినియోగం నెలకు 200 యూనిట్లలోపు ఉన్న కుటుంబాలకు పూర్తిగా ఉచితంగా విద్యుత్ అందుతుందని, అయితే ఈ పరిమితిని దాటితే మొత్తం బిల్లు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. దీంతో ప్రజలు విద్యుత్ వినియోగంలో మితవ్యయం పాటించేలా ప్రోత్సాహం లభిస్తోందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం సామాజిక న్యాయానికి నిదర్శనమని భట్టి విక్రమార్క అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ గృహ జ్యోతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

# నేడు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

ఉపాధ్యాయని, సామాజిక సంస్కర్త, కవయిత్రి సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా నేడు ఉదయం 10 గంటలకు విశ్వవిద్యాలయ దూర విద్య కేంద్ర ప్రాంగణంలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరుకావాలని కోరుతూ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం సర్కులర్ విడుదల చేశారు. సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

# పగిలిన పైప్ లైన్

- హైదరాబాద్‌కు నీరు తరలించే మెయిన్ పైప్‌లైన్ కు పగుళ్లు
- భారీగా ఎసిగి పడ్డ నీరు  మానేరు వాగు ఒడ్డున భారీ ప్రమాదం

**వేద న్యూస్, మానకొండూర్:**



హైదరాబాద్‌కు మంచినీటిని తరలించే ప్రధాన పైప్‌లైన్ కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం జగ్గయ్యపల్లి శివారులో అకస్మాత్తుగా పగిలిపోయింది. రామగుండం నుంచి హైదరాబాద్‌కు నీటిని సరఫరా చేసే హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ప్రధాన లైన్ మానేరు వాగు ఒడ్డున భారీ ప్రమాదానికి గురైంది. పైప్ పగిలిన ప్రాంతంలో నీటి ఒత్తిడి అధికంగా ఉండటంతో భారీగా నీరు ఆకాశంలోకి ఎగిసిపడింది. ఈ ద ృశ్యం స్థానికులను భయాందోళనకు గురి చేసింది. ఎగసిపడుతున్న నీటి ఉధ ృతికి సమీపంలోని ఒక తాటి చెట్టు నేలకూలినట్లు సమాచారం. పైప్‌లైన్ పగిలిన ప్రాంతం గుండా వ్యవసాయ పొలాలకు వెళ్లే విద్యుత్ లైన్లు ఉండటంతో ప్రమాదాన్ని నివారించేందుకు అధికారులు వెంటనే విద్యుత్ సరఫరాతో పాటు నీటి సరఫరాను నిలిపివేశారు. ఈ ఘటన నేపథ్యంలో రామగుండం నుంచి హైదరాబాద్‌కు వెళ్లే మూడు ప్రధాన పైప్‌లైన్ల ద్వారా నీటి సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలకు మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశముందని పేర్కొన్నారు. ఘటన సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతు పనులు ప్రారంభించారు. పైప్‌లైన్ పునరుద్ధరణ పూర్తయిన వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- సర్పంచ్ రాట్లా రమేష్ నాయక్

**వేద న్యూస్, దామరచర్ల:**



గ్రామంలోని అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా క ృషి చేస్తానని దామరచర్ల మండలంలోని గణేష్ పహాడ్ నూతన గ్రామ సర్పంచ్ రాట్లా రమేష్ నాయక్ అన్నారు. శుక్రవారం దామరచర్లలో వేద న్యూస్ తో మాట్లాడిన ఆయన, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేస్తానని తెలిపారు. వార్డు సభ్యునిగా పని చేసిన అనుభవంతో గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు. గతంలో ప్రజలకు అందించిన సేవలను గుర్తించి ఈ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించారని పేర్కొన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటానని, అవసరం ఉన్న ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చేలా ప్రజల్లో అవగాహన పెంచుతానని తెలిపారు. అవసరమైన వీధుల్లో మురుగు కాలువల నిర్మాణంతో పాటు పాత కాలువలకు మరమ్మతులు చేపట్టనున్నట్లు చెప్పారు. మురుగు కాలువలు, వీధులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని అన్నారు. పాత రోడ్లకు మరమ్మతులు చేయడంతో పాటు అవసరమైన చోట కొత్త రోడ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. యువకులు, క్రీడాకారుల సౌకర్యార్థం గ్రామంలో ఆటస్థలం ఏర్పాటు చేస్తామని, గ్రామంలో పెద్ద ఎత్తున చెట్లు నాటి పచ్చదనాన్ని పెంపొందించనున్నట్లు వెల్లడించారు. రాబోయే ఐదేళ్ల పాటు గ్రామ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, విడతల వారీగా అన్ని సమస్యలను పరిష్కరిస్తానని సర్పంచ్ రాట్లా రమేష్ నాయక్ తెలిపారు.

# నేడు కేయూలో వీర్ బాల్ దివస్

- వ్యాసరచన, వక్తృత్వ పోటీల నిర్వహణ

**వేద న్యూస్, కేయూ క్యాంపస్ :**

కాకతీయ యూనివర్సిటీలో నేడు వీర్ బాల్ దివస్ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు డీన్-స్టూడెంట్ అఫైర్స్ ప్రొ. మామిడాల ఇస్తారి, సోషాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగాధిపతి డా. స్వర్ణలత ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు మధ్యాహ్నం 2 గంటలకు సెనేట్ హాల్‌కు హాజరుకావాలని సూచించారు. పోటీలు ముగిసిన అనంతరం జరిగే సమావేశంలో ముఖ్య అతిథిగా వీసీ ప్రొ. కె. ప్రతాప్ రెడ్డి, విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ ప్రొ. వి. రామచంద్రం పాల్గొంటారని తెలిపారు. ఖల్సా గ్రంథి గురుద్వారా సాహెబ్‌కు చెందిన సర్దార్ జగ్భీర్ సింగ్ కీలకోపన్యాసం చేయనున్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## గోపాల్‌పేట్ నుంచి శబరిమలైకి

# అయ్యప్ప స్వాముల ఘనయాత్ర

**వేద న్యూస్, నాగిరెడ్డిపేట :**



నాగిరెడ్డిపేట మండలం గోపాల్‌పేట్ గ్రామంలో శబరిమలై యాత్ర సందర్భంగా భక్తిభావం వెల్లివిరిసింది. అయ్యప్ప స్వామి భక్తులు గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడులు ధరించి శబరిమలైకి ఘనంగా బయలుదేరారు.గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో పరిసరాలు మార్మోగాయి. యాత్ర ప్రారంభానికి ముందు ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించగా, గ్రామ పెద్దలు, మహిళలు భక్తులకు ఆశీర్వాదాలు అందజేశారు.ఈ యాత్రలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు నియమ నిష్ఠలతో దీక్షలు పాటిస్తూ, ఐక్యత, ఆధ్యాత్మికతకు ప్రతీకగా ముందుకు సాగారు. గ్రామం నుంచి శబరిమలై వరకు సురక్షితంగా యాత్ర పూర్తిచేయాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో కూడిన ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, యువతతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు యాత్రలో పాల్గొనడం విశేషం. గోపాల్‌పేట్ గ్రామం నుంచి ప్రతి సంవత్సరం జరుగుతున్న అయ్యప్ప స్వాముల యాత్ర గ్రామానికి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తోందని గ్రామస్తులు తెలిపారు.

# నిర్లక్ష్యం, అతివేగమే కారణం



- మద్యం సేవించి డ్రైవింగ్ చేయొద్దు
- రోడ్డు ప్రమాదానికి మూలకారణాలు ఇవే
- మెదక్ ఎస్పీ డీవీ శ్రీనివాస రావు
- రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ


**వేద న్యూస్, మెదక్:**

రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ ఉపయోగించకపోవడమేనని మెదక్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు-2026 సందర‌ర్భంగా మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే వాల్ పోస్టర్‌ను ఎస్పీ ఆవిష్కరించారు. ఈ రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి 1వ తేదీ నుంచి 31 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర‌ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి వాహనదారుడు, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర‌ర్భంగా జిల్లా పోలీసు శాఖ, రవాణా శాఖ అధికారులతో కలిసి నెల రోజుల పాటు విస్త ృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా వాహనదారులకు సలహాలు, సూచనలు ఇవ్వడం, విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, సీఐలు సందీప్ రెడ్డి, క ృష?మూర్తి, ఆర్ఐ శైలేందర్, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు, ఎస్సై శివానందం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హిడ్మాను మోసం చేసి చంపారు..

- కాంగ్రెస్ నేత కారణంగా మృతిచెందాడు
- ఆస్పత్రిలో వైద్యం అందిస్తామని నమ్మబలికి సమాచారం ఇచ్చారు
- సంచలనం సృష్టిస్తున్న మావోయిస్టుల లేఖ

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**



మావోయిస్టు పార్టీకి మాస్టర్‌మైండ్‌గా పేరుగాంచిన మడ్వి హిడ్మా హత్య బూటకమని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. ఈ మేరకు ఆ పార్టీ అల్లూరి సీతారామరాజు డివిజన్ అధికార ప్రతినిధి విప్లవ్ పేరుతో విడుదల చేసిన లేఖ తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లకు చెందిన ఓ కాంగ్రెస్ నేత చేసిన మోసం కారణంగానే హిడ్మా మృతి చెందాడని లేఖలో పేర్కొన్నారు. హాస్పిటల్‌లో వైద్యం అందిస్తామని నమ్మబలికి పోలీసులకు సమాచారం ఇచ్చి, అనంతరం కాల్చి చంపారని మావోయిస్టులు ఆరోపించారు. ఆ ద్రోహి ఇచ్చిన సమాచారంతోనే పోలీసులు హిడ్మాపై కాల్పులు జరిపారని తెలిపారు. మావోయిస్టు హిట్ జాబితాలో ఉన్న రాజకీయ నాయకులకు ప్రజా కోర్టుల ద్వారా శిక్ష తప్పదని, ఖబర్దార్ కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు అప్రమత్తంగా ఉండాలని లేఖలో హెచ్చరించారు. ఇదిలా ఉండగా.. మావోయిస్టు పార్టీ కీలక నేతగా, పీపుల్స్ గెరిల్లా సుప్రీం లీడర్‌గా, ఎర్రదళం సేనాధిపతిగా గుర్తింపు పొందిన మడ్వి హిడ్మా అలియాస్ సంతోష్ ఆంధ్రప్రదేశ్ పోలీసుల కాల్పుల్లో మృతి చెందిన విషయం తెలిసిందే. అతనితో పాటు అతని భార్య రాజే కూడా పోలీసుల తూటాలకు నేలకొరిగారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొరకరాని కొయ్యగా మారిన హిడ్మాపై అనేక కోవర్టు ఆపరేషన్లు చేపట్టిన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అడవుల్లో అతని ప్రస్థానానికి ముగింపు పలికినట్లు అధికారులు వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం టైగర్ జోన్ ప్రాంతంలోని నల్లూరు జలపాతం వద్ద జరిగిన కాల్పుల్లో హిడ్మాతో పాటు అతని భార్య రాజే, లక్మల్ అలియాస్ చైతు, మల్లా అలియాస్ మల్లలు, కమ్లూ అలియాస్ కామ్లేశ్ మృతిచెందినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

# రాష్ట్రంలో క్షీణించిన శాంతి, భద్రతలు..!

- శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరం
- బంధన్ పల్లి ప్రశాంతంగా ఉండాలంటే నిందితులను కఠినంగా శిక్షించాలి : గంట రవికుమార్

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి :**



హిందూ హృదయ సామ్రాట్, హిందూ స్వరాజ్యం కోసం మొగలాయిల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన చత్రపతి శివాజీ మహారాజ్ 100 కోట్ల భారతీయుల ఆరాధ్య దైవమని  బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు.వరంగల్ జిల్లా బిజెపి నాయకులతో కలిసి శివాజీ విగ్రహం ధ్వంసం చేసిన చోటుకి వెళ్లి నిందితులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ బేషజాలకు పోయి నిందితులను తప్పిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. పోలీసులు ప్రభుత్వం నిందితులపై చర్యలు తీసుకోకపోతే బిజెపి పార్టీ నుండి శివాజీ స్ఫూర్తితో గెరిల్లా యుద్ధం చేయాల్సి వస్తుందనీ హెచ్చరించారు. బంధన్ పల్లి ప్రశాంతంగా ఉండాలంటే తక్షణమే చత్రపతి శివాజీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి. లేదంటే హిందూ సంఘాల నేతలు చట్టాన్ని అతిక్రమించాల్సి వస్తుందన్నారు.హిందువుల ఆగ్రహానికి గురికాకుండా ఉండాలి అంటే రాయపర్తి పోలీసులు తక్షణమే నిందితులకు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. భారతీయుల్లో స్వతంత్ర కాంక్షను రగిలించిన హిందూ వీర సింహం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా బాధాకరమన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి హిందూ దేవాలయాల పైన హిందూ వీరుల విగ్రహాల పైన దాడులు ధ్వంసలు జరుగుతున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, మాచర్ల దీన్ దయాళ్, గడల కుమార్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, జిల్లా కోశాధికారి కూచన క్రాంతి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రవణ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైరి నాగరాజు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నోముల రతన్, శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, బిజెపి జిల్లా నాయకులు చింతం రాజు, వంచనగిరి రాజ్ కుమార్, మామిడాల సతీష్, బొడకుంట్ల శివశంకర్, వడ్లకొండ రవి, బీజేవైఎం నాయకులు గణేష్, సందీప్, సుమన్, మహంత్ మరియు శివాజి చత్రపతి విగ్రహ కమిటీ సభ్యులు,  గ్రామ యువత, ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మానం

**వేద న్యూస్, రుద్రూర్ :**




రుద్రూర్ మండలంలోని అంబం (ఆర్) గ్రామ శివారులో ఉన్న మోడల్ స్కూల్‌లో ఉపా ధ్యాయ బృందం ఆధ్వ ర్యంలో శుక్రవారం సర్ప ంచ్‌లు, ఉప సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంబం గ్రామ సర్పంచ్ కుర్లేపు గంగాధర్, ఉపసర్పంచ్ రేపల్లి సాయి ప్రసాద్, రుద్రూర్ గ్రామ సర్పంచ్ ఇందూరు సునీతతో పాటు వర్ని, పాత వర్ని, తగిలేపల్లి గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వర్ని ఏఎంసీ చైర్మన్ సురేష్ బాబా, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పాల్గొని ప్రజాప్రతినిధులను అభినందించారు.

# క్యాలెండర్ల ఆవిష్కరణ

**వేద న్యూస్, చొప్పదండి:**




డీటీఎఫ్ చొప్పదండి మండల శాఖ ఆధ్వర్యంలో 2026 సంవత్సరపు వాల్ క్యాలెండర్, కేబుల్ క్యాలెం డర్లను చొప్పదండి మండల విద్యావనరుల కేంద్రంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ మండల విద్యాధికారి పి. మోహన్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డీటీఎఫ్ మండల అధ్యక్షుడు గుర్రాల శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉత్కం వేణుగోపాల్ గౌడ్ నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు కానుగంటి రాజమౌళి, సముద్రాల అంజయ్య, జిల్లా కౌన్సిలర్లు సురేందర్, వెంకటస్వామి, షరీఫ్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

వేద న్యూస్

శనివారం జనవరి 03, 2026

# రైతులకు అవగాహన సదస్సు

వేద న్యూస్, ఇల్లంతకుంట:



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు, కందికట్కూర్ గ్రామాల రైతులకు వరిలో నేరుగా విత్తే పద్ధతిలో కలుపు యాజమాన్యంపై అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. తెలం గాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది. ఈ సందఠరేగా కో ఆర్డినేటర్ డా. హరి క ృష? మాట్లాడుతూ.. నాటు వేసిన వరితో పోలిస్తే నేరుగా విత్తే వరి సాగులో సుమారు రూ.7,500 వరకు ఖర్చు ఆదా అవడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. నాటు వేసిన వరిలో తొలి 30 రోజులు, నేరుగా విత్తిన వరిలో తొలి 45 రోజులు కలుపు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలుపు నివారణకు విత్తిన తొలి రోజుల్లోనే సిఫారసు చేసిన మందులను వాడాలని, 10-15 రోజుల దశలో అవసరమైతే మరల పిచికారీ చేయాలని తెలిపారు. అనంతరం డా. కె. మదన్ మోహన్ రెడ్డి పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్నాలని సూచించగా, డా. రాజేంద్ర ప్రసాద్ యాసంగి వరిలో చీడపీడల యాజమాన్యంపై వివరించారు. ఉత్తమ రైతు రవీందర్ రెడ్డి తన సాగు అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి లలిత, ఉప సర్పంచ్ నరేష్ గౌడ్, రైతులు, రావేప్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా

**- ఒకరి అరెస్ట్.. లారీ సీజ్**

వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట:



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాహుల్ కుమార్ యాదవ్ లారీ ద్వారా ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎల్లారెడ్డిపేట పోలీసులు తెలిపారు. ఎస్సై కే. రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి, లారీని సీజ్ చేశారు. నిందితుడిని మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్ విధించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# రేగులగూడా ఆశ్రమ పాఠశాల సందర్శన

వేద న్యూస్, కాసిపేట:



మండల ప్రత్యేక అధికారి, సూపర్‌వైజింగ్ అధికారి పురుషోత్తం నాయక్ శుక్రవారం రేగులగూడా ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందఠరేగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలు, వసతులను పరిశీలించి సంబంధిత వివరాలను తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన భోజనం అందించడంతో పాటు వంటకు తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర వస్తువులు వినియోగించాలని ఆదేశించారు. అన్ని తరగతులను సందర్శించి ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించిన అధికారి, బోధనపై సంత ృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను ప్రశ్నలడిగి వారి ప్రతిభను మెచ్చుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఏర్పాట్లపై సంత ృప్తి వ్యక్తం చేశారు. 10వ తరగతిలో వందకు వంద శాతం ఫలితాలు సాధించేలా ప్రత్యేక క ృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్. లక్ష్మీ, ఉపాధ్యాయులు, మండల పరిషత్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

వేద న్యూస్, హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉపాధ్యాయులను పాఠశాల విద్యాశాఖ (డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్) పరిధిలోకి తీసుకువచ్చి, వారి వేతనాలను 010 హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా విడుదల చేయాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య కోరారు. శుక్రవారం రెండో రోజు ప్రారంభమైన తెలంగాణ శాసనమండలి సమావేశాల్లో భాగంగా, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ మేరకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 194 మోడల్ పాఠశాలలు కొనసాగుతున్నాయని, వాటిలో పనిచేస్తున్న సుమారు 3,000 మంది ప్రిన్సిపాళ్లు, పీజీటీలు, టీజీటీలు నెలనెలా వేతనాల కోసం వారం నుంచి పది రోజుల వరకు ఎదురుచూడాల్సి వస్తోందని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాల చెల్లింపుల్లో జరుగుతున్న ఈ ఆలస్యం కారణంగా మోడల్ స్కూళ్ల ఉపాధ్యాయులు ఆర్థిక, కుటుంబ సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కూడా ఇతర రెగ్యులర్ ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగానే ట్రెజరీ పరిధిలోకి తీసుకువచ్చి, 010 హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లిస్తే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ అంశానికి సంబంధించి వినతి పత్రాన్ని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి సమర్పిస్తున్నట్లు ఎమ్మెల్సీ మల్క కొమరయ్య తెలిపారు. మోడల్ స్కూళ్ల ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి త్వరితగతిన నిర?యం తీసుకోవాలని ఆయన కోరారు.



- ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

# హ్యాండ్‌బాల్ పోటీలకు కోచ్‌గా లక్ష్మీనారాయణ

వేద న్యూస్, కేయూ క్యాంపస్:



రాజస్థాన్ రాష్ట్రంలోని చితోర్‌ఘర్‌లో జనవరి 5 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్న 14 ఏళ్ల లోపు బాలుర హ్యాండ్‌బాల్ జాతీయ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు కోచ్‌గా వంగేటి లక్ష్మీనారాయణ వ్యవహరించనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు పాఠశాల విద్య డైరెక్టర్ కార్యాలయం నుంచి పాఠశాల క్రీడల సమాఖ్య కార్యదర్శి ఉషారాణి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం లక్ష్మీనారాయణ దామెర మండలం ఊరుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా హ్యాండ్‌బాల్ జట్టుకు అనేకసార్లు కెప్టెన్‌గా వ్యవహరించిన ఆయన, పలు పాఠశాలల్లో తన శిక్షణ ద్వారా అనేక మంది క్రీడాకారులను జాతీయ స్థాయికి తీసుకువచ్చారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఆయన శిక్షకుడిగా ఎంపిక కావడంపై ఊరుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై. సత్యనారాయణ, డాక్టర్ వి. జగన్, ఉపాధ్యాయ బ ృందం లక్ష్మీనారాయణను అభినందించారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు 20 మంది విద్యార్థుల బ ృందంతో లక్ష్మీనారాయణ త్వరలో రాజస్థాన్‌కు వెళ్లనున్నట్లు తెలిపారు.

# వాల్ పోస్టర్ ఆవిష్కరణ

వేద న్యూస్, కేయూ క్యాంపస్:



డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద చదువుల తల్లి సావిత్రిభాయి పూలే 195వ జయంతి సందఠరేగా నేటి నుండి 26వ తారీఖు వరకు జరిగే జయంతి వారోత్సవాలను విజయవంతం చేయాలని గోడపత్రికను ఆవిష్కరణ చేయడం జరిగింది.

# వివాదాస్పద రాతి చిత్రాలపై పున పరిశీలించాలి



**- కొన్ని గుర్తులు ఆదివాసీ సంస్కృతిలో లేవు**

**- తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య**

వేద న్యూస్, ములుగు:

మేడారంలోని స్వాగత ద్వారాలు, గద్దెల చుట్టూ ఏర్పాటు చేసిన స్తంభాలపై ఉన్న రాతి చిత్రాలను ప్రభుత్వం వెంటనే పున'పరిశీలన చేయాలని తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య డిమాండ్ చేశారు. మేడారం జాతర పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీలు ప్రకృతి ఆరాధకులుగా ప్రత్యేకమైన జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలతో జీవిస్తారని గుర్తుచేశారు. అటువంటి ఆదివాసీ జీవన విధానానికి భిన్నంగా కొన్ని చిహ్నాలు, గుర్తులను రుద్దే ప్రయత్నం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. మేడారం ప్రధాన స్వాగత ద్వారంపై ఏర్పాటు చేసిన స్వస్తిక్ గుర్తు, పగిడిద్దరాజు గద్దెల వద్ద ఉన్న శంఖు, చక్రాలు, తిరునామాల వంటి రాతి చిత్రాలు ఆదివాసీ సంస్కృతిలో లేవని ఆయన స్పష్టం చేశారు. ఈ విధమైన చిహ్నాలను ఏర్పాటు చేయడం ద్వారా ఆదివాసి చరిత్రను రాబోయే తరాలకు తప్పుగా తెలియజేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మేడారం అనేది ఆదివాసి విశ్వాసాలకు, సంప్రదాయాలకు ప్రతీక అని, అక్కడ ఏర్పాటు చేసే ప్రతి నిర్మాణం కూడా వారి సంస్కృతి ప్రతిబింబించేలా ఉండాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ రాతి చిత్రాల అంశంపై సమగ్రంగా పున'పరిశీలన చేయాలని, ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని రమణాల లక్ష్మయ్య కోరారు. కోయ తెగ సాంస్కృతిక సంప్రదాయాల్లో పెద్దమనుషులు, పడిగెలు కుట్టే కళాకారులు, కోయ పురాణాలు చెప్పే కళాకారులకు ప్రత్యేక స్థానం ఉంటుందని తెలిపారు. అలాంటి వారి అభిప్రాయాలు తీసుకోకుండా, వారిని భాగస్వామ్యం చేయకుండా నిర్మాణాలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో మరిన్ని వివాదాలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఈ సాంస్కృతిక వ్యవస్థలో ఆదివాసి కళాకారులు, పెద్దలను భాగస్వాములుగా చేసుకుని, వారి సూచనలతోనే మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. మేడారం జాతర ప్రపంచ ప్రసిద్ధి చెందిన పండుగ కావడంతో, అక్కడ జరిగే ప్రతి పనిలోనూ ఆదివాసి ఆత్మగౌరవం, సంస్కృతి ప్రతిఫలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి రాజకీయ జేఏసీ చైర్మన్ వాసం రామకృష్ణ, గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ, తుడుం దెబ్బ జాతీయ కో కన్వీనర్ పొడేం రత్నం, యాసం రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు వట్టం కన్నయ్య, పూనెం శ్రీను, పాయం జానకి రమణ, మడకం చిట్టిబాబు, వట్టం జనార్ధన్, ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పరిశుభ్రత పనుల పరిశీలన

వేద న్యూస్, ఇల్లంతకుంట:



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండి మురికినీరు నిలిచిపోవడంతో, నూతన సర్పంచ్ మామిడి రాజు శుక్రవారం కాలనీని సందర్శించారు. వెంటనే స్పందించిన ఆయన సెప్టిక్ ట్యాంకర్‌ను తెప్పించి డ్రైనేజీలో నిలిచిన మురుగునీరు, వ్యర్థాలను తొలగించేలా చర్యలు చేపట్టించారు. ఈ సందఠరేగా సర్పంచ్ మాట్లాడుతూ.. పాలకవర్గం సహకారంతో గ్రామ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు. గ్రామంలోని అన్ని వాడలలో డ్రైనేజీలు, పరిసరాలను క్రమం తప్పకుండా శుభ్రం చేయిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా పేరుకుపోయిన మురికినీరు, వ్యర్థాల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొన్నామని తెలిపారు. సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన వెంటనే సమస్యకు పరిష్కారం చూపినందుకు ఆయనకు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్, వార్డు మెంబర్లు రాకం సుమన్, ఎర్రోజు దీపికా రవితేజ, సిబ్బంది ఎలుక రాము, కాలనీ వాసులు తిప్పారపు శ్రీనివాస్, దాసు, చాంద్, విఠల్, రవి, ధనుంజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సహజ వ్యవసాయంతో నాణ్యమైన పంటలు దిగుబడి

వేద న్యూస్, మందమర్రి :




రైతులు సహజ వ్యవసాయ పద్ధతులు ఆచరించడం వల్ల నాణ్యమైన పంటల దిగుబడి సాధ్యమవుతుందని కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి శాస్త్రవేత్త నల్ల మహేష్ రెడ్డి అన్నారు. మండలంలోనిఆదిల్ పేటలో జాతీయ సహజ వ్యవసాయ మిషన్ పై శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ వ్యవసాయంలో ఎటువంటి రసాయనిక ఎరువులు, పురుగు మందులు లేకుండా పంట దిగుబడులను సాధించడమే కాకుండా నేల ఆరోగ్యాన్ని కాపాడ వచ్చన్నారు. రసాయన ఎరువుల స్థానంలో పశువుల పేడ, వర్మీ కంపోస్ట్, పచ్చి రొట్ట వాడకము, చెరువు మట్టి వాడటంతో పాటు నాణ్యమైన విత్తనాన్ని ఎంచుకొని అట్టి విత్తనానికి బీజామృతముతో విత్తన శుద్ధి చేయాలని, పంటల ఎదుగుదలకు పంచగవ్య వాడాలని, చీడ పీడల నివారణకు వేప కషాయము, బ్రహ్మాస్త్రము, అగ్నాస్త్రము, నీమాస్త్రము వంటి కషాయాలు పిచికారి చేయడంతో పాటు నేలకు అందించాలని కోరారు. చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేయబడే జాతీయ సహజ వ్యవసాయ మిషన్ పథకం కింద మండలం లోని ఆదిల్ పేట గ్రామంలో 125 మంది రైతులతో 125 ఎకరాలలో కూరగాయలు, వరి పంటలలో సేంద్రియ పద్ధతులు పాటించి పంటల ఉత్పత్తులు పొందుటకు తగిన శిక్షణ కార్యక్రమాలు అందించామని, భవిష్యత్తులో మరిన్ని శిక్షణలు అందిస్తామన్నారు. మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి మాట్లాడుతూ రైతులందరు శిక్షణ కార్యక్రమాన్నీ సద్వినియోగం చేసుకొని నాణ్యమైన కూరగాయలను పండించాలని కోరారు. వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి మాట్లాడుతూ సహజ సేంద్రియ వ్యవసాయ విధానాలు నేల ఆరోగ్యం, నాణ్యమైన విత్తనాలు, సరైన ఉత్పత్తి కారకాలు మద్దతు ధర పై ఆధారపడి ఉంటాయని దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రతి దశలో రసాయని క ఎరువులు, పురుగు మందులు వినియోగించ కుండా కేవలం జీవన ఎరువులు అయినటువంటి ఘన జీవామృతం, ద్రవజీ వామృతం వంటి వాటిని విరివిగా వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నెండుగూరి పున్నం, ఉప సర్పంచ్ రాజన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ

వేద న్యూస్, బోయినిపల్లి:



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మానువాడ గ్రామంలో పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రేరణతో, కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. ప్రభుత్వ బడులు విద్యార్థుల భవితను తీర్చిదిద్దడమే లక్ష్యమని నేతలు తెలిపారు. స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్య అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానువాడ సర్పంచ్ కట్ట గోవర్ధన్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నర్సింహాచారి, హైస్కూల్ హెచ్ఎం దేవిక, ఉప సర్పంచ్ జనగం జితేందర్‌తో పాటు ఉపాధ్యాయులు, బీజేపీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బతికి గెలవాలి..

- ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కావు
- ఇటీవల ఘటనలపై సజ్జనార్ భావోద్వేగం
- సమస్యలు వచ్చినప్పుడు సహాయం కోరాలని విజ్ఞప్తి

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**



పిల్లలను చంపి ఆత్మహత్య చేసుకున్న వరుస ఘటనలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి ఘటనలు సమాజాన్ని కలచివేస్తున్నాయని పేర్కొంటూ, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు జీవితాలనే కాదు, భవిష్యత్తునూ నాశనం చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. బతికి గెలవాలని, పారిపోయి ఓడిపోవద్దని ఆయన సూచించారు.పిల్లలను పెంచలేక కన్నవారే వారికి విషమిచ్చి చంపిన ఘటనలకు సంబంధించిన వార్తా కథనాలను సామాజిక మాధ్యమంలో పంచుకున్న సజ్జనార్, "నూతన సంవత్సరం వెలుగులు చూడాల్సిన కళ్లే శాశ్వతంగా మూసుకుపోయాయి. గోరుముద్దలు తినిపించాల్సిన చేతులే విషం కలిపాయి. అమృతం లాంటి ప్రేమను పంచాల్సిన తల్లిదండ్రులే ఇలా మారితే ఆ పసిప్రాణాలు ఎవరికి చెప్పుకోగలవు?" అంటూ భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. కష్టాలు ఎంతటి పెద్దవైనా ఎదురీదాలని, పసిమొగ్గల ప్రాణాలను తీసే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. చనిపోవడానికి ఉన్న ధైర్యం బతకడానికి, పోరాడటానికి ఎందుకు సరిపోవడం లేదని ప్రశ్నించారు. ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదని, మీపై ఆధారపడి ఉన్నవారికి అది తీరని ద్రోహమవుతుందని హెచ్చరించారు. నాగర్‌కర్నూలు జిల్లాలో భర్త మృతితో పిల్లలను పోషించలేక ఓ మహిళ తన పిల్లలకు విషమిచ్చి తానూ ఆత్మహత్య చేసుకున్న ఘటన, అలాగే నంద్యాల జిల్లాలో ముగ్గురు పిల్లలకు విషమిచ్చి ఓ తండ్రి ఆత్మహత్య చేసుకున్న ఘటనలను ఉదహరిస్తూ, సమాజంగా మనమంతా మానవత్వంతో స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. సమస్యలు వచ్చినప్పుడు ఒంటరిగా ఉండొద్దని, సహాయం కోరాలని, ఆలోచించి ముందడుగు వేయాలని సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ భూమిని రక్షించాలి

- డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన గ్రామస్తులు

**వేద న్యూస్, మల్లంపల్లి:**



మల్లంపల్లి కి చెందిన కొందరు నేతలు దురాశ తో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని కబ్జా చేశారని వారి నుంచి ప్రభుత్వ భూమిని రక్షించాల నీ గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం గ్రామపంచాయతీకి సంబంధించిన 16 గుంటల భూమినీ కాపాడాలని డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీకి రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం ఉండేదని, దానిలో నుంచి 16 గుంటల భూమిని కొంతమంది నేతలు కబ్జా చేసి ఆక్రమించుకున్నారని డిప్యూటీ తాసిల్దార్ కు వివరించారు. ఈ విషయంపై గతంలో కోర్టుకు వెళ్లామని, నాడు కోర్టు తీర్పు ఈ భూమి గ్రామ పంచాయతీకి వర్తిస్తుందని ఒ.యస్ నెం. 227/2011 ద్వారా జడ్జిమెంట్ ఇచ్చారని గుర్తు చేశారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన భూమిని ఆక్రమించడంతో ప్రస్తుతం స్థలం సరిపోవటం లేదని అన్నారు. గతంలో కోర్టు తీర్పు ఇచ్చిందని వాటి ఆధారంగా భూకబ్జా నుంచి 16 గుంటల భూమిని కాపాడి తిరిగి గ్రామ పంచాయతీకి కేటాయించాలని కోరారు.కార్యక్రమంలో కత్తి హరీష్ గౌడ్ బీజేవైఎం ములుగు జిల్లా జనరల్ సెక్రెటరీ,చీదరా సంతోష్ మల్లంపల్లి టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు, మల్లంపల్లి గ్రామపంచాయతీ నాలుగో వార్డ్ సభ్యుడు పాషా, మల్లంపల్లి యువజన సంఘాల నాయకుడు మేరుగు రాజు, బిఆర్ఎస్ యువజన నాయకుడు చోటు,కుక్కల సంపత్ మల్లంపల్లి మండల సాధన నాయకుడు, బిఆర్ఎస్ యువజన నాయకుడు పాషా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి నెట్ బాల్ పోటీకి ఎంపికైన ఎస్.కె షహబాజ్


**వేద న్యూస్, మందమర్రి :**



మందమర్రి పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థిని ఎస్.కె షహబాజ్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీకి ఎంపికైనట్టు పాఠశాల కరస్పాండెంట్ రామ్ వేణు, ప్రధానో పాధ్యాయులు గణపతి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత డిసెంబర్ మాసంలో మంచిర్యాల జిల్లా స్థాయి నెట్ బాల్ ఆటలో ఉత్తమ ప్రతిభను కనపరచి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించి అందులో ఎంపికై రాష్ట్రస్థాయిలో నల్గొండ జిల్లాలో నిర్వహించిన నెట్ బాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనపరచి ఈనెల జనవరి 8 న రాజస్థాన్ రాష్ట్రంలో నిర్వహిస్తున్న 69 వ జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించబోతుంద ని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా మందమర్రి పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ మాట్లాడుతూ ఆటల వల్ల శారీరక మానసిక ఉల్లాసమే కాకుండా జీవితంలో ఉన్నతమైన శిఖరాలను సులువుగా సాధించవచ్చని, విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో ముందుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుచిపూడి కళా వైభవంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన హన్విక

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**



వరంగల్ కాశిబుగ్గలోని బాలజ్యోతి హైస్కూల్ ఎల్.కే.జీ విద్యార్థిని మట్టేవాడ హన్విక గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించి జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది. డిసెంబర్ 27న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన "కుచిపూడి కళా వైభవం" కార్యక్రమంలో హన్విక పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది.ఈ సందర్భంగా హన్విక గురువు పసుపులేటి సరిత ఉపాధ్యాయ బృందం చిన్నారి హన్వికను అభినందిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. హన్విక భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.చిన్న వయస్సులోనే గుర్తింపు పొందిన హన్విక ప్రతిభపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# వరంగల్ నిట్ ఎదుట ఔట్‌సోర్సింగ్ కార్మికుల ఆందోళన

**వేద న్యూస్, హనుమకొండ:**




వరంగల్ నిట్ ఎదుట ఔట్‌సోర్సింగ్ కార్మికులు భారీ ఆందోళనకు దిగారు. ఉద్యోగ భద్రత కల్పించాలంటూ సంస్థ ప్రధాన గేట్ ఎదుట బైఠాయించి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేసిన కార్మికులు, ఎన్నేళ్లుగా సంస్థ సేవలో కొనసాగుతున్న తమను అన్యాయంగా తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు మారిన ప్రతిసారి పాత ఉద్యోగులను తొలగించి కొత్తవారిని నియమించడం తీవ్ర అన్యాయమని కార్మికులు ఆరోపించారు. పదేళ్లకు పైగా నిట్‌ను నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని, ఇప్పుడు ఒక్కసారిగా ఉద్యోగాలు కోల్పోతే కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. తాము చేసిన సేవకు ఎలాంటి గుర్తింపు లేకుండా తొలగించడం మానవీయంగా కూడా సరికాదని అన్నారు. సంస్థలో శుభ్రత, భద్రత, నిర్వహణ తదితర విభాగాల్లో పనిచేస్తూ నిట్ అభివృద్ధికి తాము కీలకంగా నిలిచామని కార్మికులు చెప్పారు. వర్షం, ఎండ అనే తేడా లేకుండా విధులు నిర్వహించామని, ఇలాంటి సమయంలో ఉద్యోగ భద్రత లేకుండా చేయడం తమపై తీవ్ర మానసిక ఒత్తిడికి కారణమవుతోందన్నారు. కుటుంబాలను పోషించుకునే ఏకైక ఆధారం ఈ ఉద్యోగమేనని పలువురు కార్మికులు కన్నీటి పర్యంతమయ్యారు. తక్షణమే అధికారులు స్పందించి తమతో చర్చలు జరపాలని, తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. శాశ్వత ఉద్యోగ భద్రతపై స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్మికుల ఆందోళన నేపథ్యంలో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొనగా, పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు. కార్మికుల సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే ఉన్నతాధికారులను కూడా ఆశ్రయిస్తామని వారు స్పష్టం చేశారు

# 'వాక్స్‌పాప్'లో చక్కటి విద్యాబోధన

- విద్యార్థులకు చదువుతో పాటు సంస్కృతీ సంప్రదాయాలపై అవగాహన
- క్రమశిక్షణకు మారుపేరుగా పిల్లలు నిలిచేలా టీచర్స్ ప్రత్యేక శ్రద్ధ







**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణంలోని శివాలయం (బొమ్మలగుడి) సమీపంలోని వాక్స్‌పాప్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో విద్యార్థులకు చక్కటి విద్యను టీచర్లు బోధిస్తున్నారు. సామల ప్రతాప్‌రెడ్డి సారథ్యంలోని స్కూల్‌లో స్టూడెంట్స్ పుస్తకాల్లోని పాఠాలు మాత్రమే బోధించడం కాకుండా సంస్కృతీ సంప్రదాయాలపైన అవగాహన కలిగేలా, నేటి ప్రపంచంలోని విషయాలపై అంచనా వచ్చేలా, సమాజంలోని అన్ని విషయాలు ఇట్టే అవగతమయ్యేలా పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. విద్యార్థులలో క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందేలా టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ.. పిల్లలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు.

**విద్యతోనే ఉన్నతస్థాయికి..**

'నేటి బాలలే-రేపటి పౌరులు..' ఈ విషయాన్ని ఆచరణలో గుర్తిస్తూ.. రేపటి బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాలంటే..నేడు విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన నడవడిక కలిగి ఉండాలని భావిస్తూ.. వాక్స్‌పాప్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో స్టూడెంట్స్‌కు స్టడీస్‌తో పాటు విలువలపై టీచర్లు బోధిస్తున్నారు. బాల బాలికలకు.. ఒకరిని మరొకరు ఏ విధంగా గౌరవించుకోవాలి, పేరెంట్స్‌ను ఏ విధంగా గౌరవించాలి, పెద్దలు, ఇతరులతో ఏ విధంగా మెలగాలి.,వంటి సూక్ష్మ విషయాలను స్టూడెంట్స్‌కు చెబుతూ.. పిల్లలు చదువులోనూ ఉన్నతంగా రాణించేలా టీచర్లు గైడ్ చేస్తున్నారు. విద్యతోనే పేదరికాన్ని జయించొచ్చని, ఉన్నత స్థాయికి వెళ్లొచ్చని వివరిస్తూ.. పిల్లలు ఉన్నత లక్ష్యం నిర్దేశించుకునేలా మోటివేట్ చేస్తున్నారు. నర్సరీ నుంచి 10వ తరగతి వరకు పాఠశాల విద్యార్థులందరిపైన ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. పాఠశాలలో ప్రస్తుతం 300 మంది విద్యార్థులున్నారు. బాలబాలికలందరికీ చక్కటి సదుపాయాలు ఉండేలా స్కూల్ యాజమాన్యం, సిబ్బంది జాగ్రత్త వహిస్తోంది. ఈ ఏడాది 10వ తరగతి విద్యార్థులు 18 మంది ఉన్నారు. వాక్స్‌పాప్ పాఠశాల చైర్మన్ సామల ప్రతాప్‌రెడ్డి, స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ సామల వెంకట్‌రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ ఏనుగు రమణారెడ్డి.. పాఠశాలలో నిత్యం అందుబాటులో ఉంటూ.. విద్యార్థులను సన్మార్గంలో ముందుకు నడిచేలా మార్గనిర్దేశనం చేస్తున్నారు.

# 'చలో హైదరాబాద్' సక్సెస్ చేయండి

- 'వీబీ జీ రామ్ జీ'ని వ్యతిరేకిస్తున్నాం -ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధిరాజు

**వేద న్యూస్, హైదరాబాద్:**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న "వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ)" చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కంకాల సిద్ధిరాజు పేర్కొన్నారు. ఈ నెల 3వ తేదీన(శనివారం) హైదరాబాద్ లో నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కొత్త చట్టంలో నిధుల పంపిణీ విధానం ద్వారా రాష్ట్రాలపై 40 శాతం ఆర్థిక భారం మోపే ప్రతిపాదన అమలు సాధ్యం కాదని తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న 100 శాతం కేంద్ర నిధుల విధానం స్థానంలో 60:40 నిష్పత్తి ని తీసుకురావడం వల్ల ఉపాధి కూలీలకు పనిది నాలు తగ్గే ప్రమాదం ఉందని, ఫీల్డ్ అసిస్టెంట్లకు కూడా ఉద్యోగ భద్రత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకాన్ని యథావిధిగా కొనసాగిస్తూ మునుపటిలాగే 100 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే జులై 30, 2025న పంచాయ తీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్క నిర్వహించిన చర్చల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి, ఫీల్డ్ అసిస్టెంట్లను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. అదేవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్లకు అమలులో ఉన్నవి కలాంగుల, వితంతు పింఛన్లను నిలిపివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, వాటిని తిరిగి కొనసాగించి సంక్షేమ పథకాల పరిధిలో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జనవరి 3న జరిగే ఇంద్రపార్క్ ధర్నాలో రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీకి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్లు ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# 'వాగ్దేవి'లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం

**వేద న్యూస్, వరంగల్:**

- వాగ్దేవి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్‌లో..
- ఐడీఎస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతో ఎంవోయూ




వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ వారు ఐడీఎస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారితో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నారు. శుక్రవారం వారు ఫ్రంటియర్ టెక్నాలజీస్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించారు. వాగ్దేవి కాలేజీల కార్యదర్శి, కరస్పాండెంట్ డాక్టర్ దేవేందర్‌రెడ్డి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఘనంగా ప్రారంభించగా, కార్యక్రమంలో ఐడీఎస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ సుధర్శన్ రెడ్డి మినుముల, వైస్ ప్రెసిడెంట్ సునీల్ సుబ్రహ్మణ్యం యాదవల్లి, వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డా. కె. ప్రకాష్, సీఎస్ఈ (డేటా సైన్స్) విభాగాధిపతి డా. ఆయేషా బాను తదితరులు పాల్గొన్నారు. ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రధాన లక్ష్యం బ్లాక్‌చెయిన్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, క్వాంటం కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతికతలపై విద్యార్థులకు శిక్షణ అందించి, వారిని అంతర్జాతీయ స్థాయిలో రాణించగల సామర్థ్యంతో తీర్చిదిద్దడం అని కళాశాల యాజమాన్యం తెలిపింది.ఐడీఎస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ చైర్ ప్రొఫెసర్‌గా డా. ఆయేషా బానును నియమించినట్లు ప్రకటించారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073